# ఆదర్శాల అంతర్యం

బచ్చు దేవకీదేవి



పరంధామయ్య మాస్టారు దీర్ఘంగా నిట్టూరుస్తూ కుర్చీలో కూలబడిపోయినట్లయినారు ఆయన ముఖంలో నిరాశ నిస్పృహ అలసట భాష్యం చెప్పలేని బాధాతరంగాల వీచికలు స్పష్టంగా కానవస్తున్నాయి.

చేతిలో వుత్తరం రెపరెపలాడుతోంది ఏ ఎనిమిదోసారో చదవనారంభించారు ''మహారాజశ్రీ నాన్నగారికి నమస్కారములు! పద్మకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని విని సంతోషించాను కాని ఈ విషయంలో మాత్రం మీరు నానుంచి యేమాత్రం ఆర్థిక సాయాన్ని ఆశించినా అది నిరాశే అవుతుంది నాకు మీరు చెప్పించిన ఈ మాత్రపు చదువుకు నాకు లభించిన ఈ వుద్యోగం నా భార్యాబిడ్డల్ని పోషించుకోడానికే అంతంత మాత్రంగా వుంది అయినా మీరు పొరబాటు చేశారని నిర్భయంగా అంటాను ఎందుకంటే పద్మ పుట్టినపుడే దాని పేరున బ్యాంకులో ఎకౌంటు ఓపెన్ చేసి వున్నట్లయితే ఈనాడు మనకింత బాధ వుండేదికాదు దాని పెళ్లి ఓ పెద్ద సమస్య అయ్యేదీ కాదు కాబట్టి మీరు చేసిన ఆ పొరబాటు నేను చెయ్యదల్చుకోలేదు ఇంతే నేను చెప్పేది మీ కోడలు పిల్లలు కులాసాగా వున్నారు అమ్మను పద్మను అడిగానని చెప్పండి '' రామం

వంటింట్లోనుండి యివతలికి వచ్చిన పార్వతమ్మగారు భర్త చేతిలో ఉత్తరం చూడగానే ''ఏవండీ! పెళ్లివారి దగ్గర్నుండేనా? ఏమన్నారు?'' కొండంత సంబరంగా అడిగింది ఆమె కంఠంలో మేళవించిన ఆత్రుత ఆనందం గమనించిన పరంధామయ్యగారు పేలవంగా నవ్వుతూ ''కాదులే పార్వతీ! అబ్బాయి రాశాడు'' అన్నారు

''అలాగా! ఏవిటట? విశేషాలు వున్నాయా?'' పెళ్లివారి దగ్గర్నుండి కాదన్న నిరాశ అబ్బాయి రాశాడన్న ఆశ మాత్ర హృదయంలో క్షణంసేపు కొట్టుమిట్టాడింది

''మామూలే! అంతా కులాసాట'' నిర్లిప్తంగా అన్నారాయన ''అయితే '' అర్థోక్తిలో ఆగిపోయిన ఆమెలోని ఆ భావం వెనక దాగిన వేదన అర్థం చేసుకున్నట్లుగా చిన్నగా తల పంకించి ''నేనలా వెళ్ళొస్తాను'' అంటూ చిలక్కొయ్యకు తగిలించిన కండువా దులిపి బుజాన వేసుకుని బైటకు నడిచారు

కొడుకు రాసిన విషయాలే మనసులో నెమరు వేసుకోసాగారు ''బ్యాంకు బ్యాలెన్సు లేకపోవడం హుం తన పొరబాటు ఆ పొరబాటు తను చెయ్యడు నా ఒడిపంతులు జీతంలో సంసారం అంతంత మాత్రంగా నెట్టుకు రావడం తనను ప్రయోజకుడుగా నిలబెట్టడం తన పొరబాటా . . ఏమిటో '' విరక్తిగా నవ్వుకుంటూ కాళ్ళు తీసుకెళ్లిన వైపుకు నడవసాగారు గమ్యంలేని బాటసారిలా

పోస్టాఫీసు దగ్గరకొచ్చేసరికి ఎందుకో పేపరులో వార్తలు చూడాలనిపించి ఆగిపోయారక్కడ పోస్టులో వుత్తరాలన్నీ విడివిడిగా యెంచి పెట్టుకుంటూ వారి ధోరణిలో వున్నారు పోస్టుమేస్టారు పేపరు చూస్తున్న పరంధామయ్యగారి దృష్టిని ఆకర్షించిందో విషయం కుతూహలంగా మరోసారి మరోసారి చదివి ఆ వివరాలన్నీ ఆకళింపు చేసుకుని ఆ తాలూకు అడ్రస్ రాసుకున్నారు నోట్‌బుక్‌లో తృప్తిగా సంతోషంగా యింటి ముఖం పట్టారు అంతకు ముందున్న ముభావపు నీడలు మరుగున పడిపోయాయి

''ఏవండీ అబ్బాయి అలా రాశేడేవిటండీ మరయితే పద్మ పెళ్లి '' బేలగా అన్నారు పార్వతమ్మగారు.

''అదంతే పార్వతీ! కాలమహిమ! నా భార్య నా పిల్లలు నా సంసారం అనుకుంటూ తన చుట్టూ తానే ఓ పరిధిని సృష్టించుకుంటున్నారు నేటి సమ సమాజ నిర్మాతలు. తల్లిదండ్రులు తమను కనిపెంచి పెద్దజేసి ప్రయోజకులుగా చేయడం పెద్దవారి బాధ్యతగా భావిస్తున్నారే తప్ప తిరిగి ఆ తల్లిదండ్రులను ఆదుకోవాలని భావించడం లేదు అది తమ బాధ్యత అని గుర్తించడం లేదు ఏం చేస్తాం? అయినా ఆ ధర్మాన్ని పెద్దలు ఆనాడు నిర్ణయించిందేలే '' విరక్తిగా ఆవేదనగా అన్నారు,

''అదేవిటండీ? పిల్లలు పెరిగి పెద్దవారయ్యాక కన్నవారిని ఆదుకోవద్దని ఏ ధర్మం బోధిస్తుందండీ?'' అమాయకంగా అన్నారామె

''పిచ్చిపార్వతీ! మూడు ముళ్లు వేస్తేగాని

పెళ్ళికాదని అందరికీ తెలుసు కాని ఆ మూడు ముళ్ళ వెనకగల అర్థం ధర్మసూక్ష్మం ఎందరికి తెలుసునంటావు ?''— అర్థంకానట్టు చూచిందామె

''ఒక ముడి భార్యాభర్తల మధ్య బంధం, ఆ అనుబంధం గట్టిగా విడదీయరానిదిగా వుండాలి కనుకనే మొదటి ముడి గట్టిగా వేస్తారు ఇక రెండవది భార్యాభర్తలకు సంసారానికి ఇది కూడా ఇద్దరూ కలిసి మెలిసి సహజీవనాన్ని సాగిస్తూ కష్టాల్లోనూ సుఖంలోనూ పాలు పంచుకుంటూ సంసార ధర్మాలను నిర్వర్తించుకొంటూ వుండేందుకు గుర్తు అందుకే రెండో ముడి కూడా గట్టిగానే వేస్తారు మూడవది పిల్లల తోడిది వాళ్లను కనిపించి పెద్ద చేసి వారికో బాట ఏర్పరచగలగడమేగాని వారిని శాసించే అధికారం మనకెక్కడిది ? అందుకనే మూడో ముడి వదులుగా వెయ్యమంటారు— అయినా పిల్లల భుజం దాటాక స్నేహితులుగా అనుకోవాలి గాని వారిపై అధికారులం అనుకోకూడదు— మనకేం తక్కువ పార్వతీ ! నీకు నేను నాకు నువ్వు మనకు మనమే తోడు ఇంక పద్మ పెళ్లి జరిగిపోతే మనకు నిశ్చింతేగా ! ఇదుగో ! ఈ కుర్రాడు ఫొటో తీసుకోడట ! పేపర్లో వేశారు యీరోజే వారికి వుత్తరం రాస్తాను ఆపైన భగవంతుని దయ'' నిర్వికారంగా అన్నారు

భర్తలోని ఆ తాత్విక చింతనకు నివ్వెరపోయిందామె ''ఎప్పుడూ పిల్లలకు పాఠాలు చెప్పడం యేవేవో కాగితాలు పుస్తకాల గొడవే తప్ప యితర


**జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...**



శుద్ధమైన షీకాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షీకాకాయ్ సబ్బులో నింపబడినవి వాడడానికి అనువైనది లిక్విడ్ షాంపూ కంటే ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.




# స్వస్తిక్ షీకాకాయ్ సబ్బు

ఇందులో షీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

చింతనలేని ఆయనలో ఇంతటి గొప్ప మేధా సంపత్తి వుందా!'' అని ఆశ్చర్యపోతూ నోరు వెళ్లబెట్టి చూస్తూ నిలబడిపోయిందామె

*        *        *

''పరంధామయ్యగార్కి—మీ వుత్తరం చేరింది మీరు వ్రాసిందాన్ని బట్టి మాకు మీ సాంప్రదాయం వగైరాలు అనుకూలమే! గుణవంతురాలు బుద్ధిమంతురాలు అయిన మీ అమ్మాయిని మా అబ్బాయికి చేసుకోడానికి ఎట్టి అభ్యంతరం వుండబోదు అందచందాల గురించి పెద్దగా ఆశలేని మాకు లక్ష్మిదేవిలాటి మీ అమ్మాయిని ముందుగా చూడాలని కూడా ఆశించడం లేదు నేను చెప్పబోయే ఈ ఒక్క షరతుకు మీకు అంగీకారమైతే మన మధ్య యెలాటి ఆటంకాలు వుండవని మనవి చేస్తున్నాను మా అబ్బాయి కట్నం తీసుకోడు తన ఆశయానికి కట్టుబడి నిలబడతాడు అది అందరకూ సమ్మతమే! మా అబ్బాయి రిసెర్చి చెయ్యాలని ఫారెన్ వెళ్లాలని పి హెచ్‌డి రావాలని డాక్టరేట్ తెచ్చుకోవాలని మాత్రం చాలా వుబలాటపడిపోతున్నాడు అదే వాడి పట్టుదల ఈ విషయంలో మీకు సమ్మతమైతే వచ్చి అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు మా అబ్బాయి ఆశయానికి ఆదర్శానికి అంగీకరిస్తే తాంబూలాలు పుచ్చుకోడానికి మేము సిద్ధమే!''

— మీ కాబోయే వియ్యంకుడు

''మాధవరావు''


పరంధామయ్యగారు నిర్వేదంగా నవ్వుకున్నారు ''ఆదర్శాల పేరిట, ఆశయాల పేరిట అబ్బాయిల




# ప్రగతిపథంలో పైపైకి

తొమ్మిదవ ఆసియా క్రీడలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రపంచమంతా భారతదేశాన్ని అభినందించింది.

స్టేడియములను అతి తక్కువ కాలంలో నిర్మించాము దేశ విదేశాలలో అనేక కోట్ల ఇళ్ళలో ప్రజలు రంగుల టెలివిజన్‌లో ఈ క్రీడలను సాక్షాత్తు అవి జరుగుతుండగా చూశారు కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ ఎక్స్‌చేంజిలు, మైక్రోవేవు, ఉపగ్రహాలను చక్కగా వినియోగించి విస్తృతమైన సౌకర్యాలను కలిగించాము.



ఐకమత్యమే మహా బలం, కష్టేఫలే అన్నదానికి ఇది ఒక మచ్చుతునక.



ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే దేశాభివృద్ధికి చెందిన ఇతర రంగాలలో ఇదే విధంగా విజయాన్ని సాధించగలం.

**దేశాన్ని పటిష్టం చేసేందుకు మనమందరం చేతులు కలుపుదాం**

davp 82/575

# భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి సంస్కృతికి ప్రతిబింబం

విడి పత్రిక : రూ. 4/-


## ఆదర్శాల ఆంతర్యం

కోరికలు" 'ఇంటిపేరు కస్తూరివారు'. బళ్లో చదువుకున్ననాటి సామెత గుర్తువచ్చిందాయనకు

"ఆడపిల్లలకు పెళ్లి అంత ముఖ్యమా! అసలు ఈ వివాహ వ్యవస్థ యెందుకింతగా మార్పు చెందుతోంది? మధ్య తరగతివారు కూతురు వివాహం గురించి యెంతగా వ్యథ చెందుతున్నారో? అసలు ఆడపిల్లను కనడం వీళ్ల తప్పు ఆడపిల్లగా పుట్టడం వాళ్ల తప్పుగా భావించేలావుంది అస్తవ్యస్తపు వాతావరణం అసలు ఆడదాన్ని అన్నివేపులా బంధించివేస్తున్న యీనాటి సాంఘిక కట్టుబాట్లు నేనే మగాడినై పుట్టివుంటే నాన్నగారిని యింత బాధ పెట్టకపోదును పైగా చేదోడుగా వుండడం జరిగేది కనీసం తనకు చదువు చెప్పించినా యెలాగోలా మేదో ఉద్యోగంచేసి అయినా పెద్దవారిని రిటైరయిన ఆయన్ను ఆదుకోగలిగేదాన్ని" తన నిస్సహాయతకు తండ్రి వ్యధాపూరిత అవస్థకు తీవ్రంగా కుమిలిపోసాగింది పద్మ

"నమస్కారం మాస్టారూ!" పడక్కుర్చీలో కూర్చుని శూన్యంలోకి చూస్తున్న పరంధామయ్యగారు తృళ్లిపడ్డట్టయ్యారు ప్రతి నమస్కారం చేస్తూనే కనుబొమలు ముడివేశారు "నేను నేను మాస్టారూ! గుర్తుపట్టలేదా?" ఆప్యాయత ఆనందం తొణికిసలాడుతున్నాయా కంఠంలో

వయసుతోబాటు జ్ఞాపకశక్తి గూడా సన్నగిల్లిన మాస్టారు 'ఎవరు బాబూ' కళ్లపైగా చేతిని అడ్డుపెట్టుకుని నిశితంగా పరిశీలిస్తూ అడిగారు

"నేనండీ! ప్రసాదును గుర్తు వచ్చానా?" తనను తాను పరిచయం చేసుకున్నడా వ్యక్తి

"ఓహో! నువ్వటోయ్ రా! రా! కూర్చో! ఆ ఏవిటీ బాగున్నావా? ఏం చేస్తున్నావు? యే వూళ్లో వున్నావు?" ప్రశ్నల వర్షం కురిపించారు ఆ వ్యక్తిని గుర్తుపట్టిన ఆనందంతో అతన్ని ఆహ్వానిస్తూనే

"ఇదుగో! కాసిని మంచినీళ్లు తీసుకురా పార్వతీ! మన ప్రసాద్ వచ్చాడు" మాటల్లో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆగంతకుడు చిరునవ్వు నవ్వుతూనే "నేను పెద్దపోస్టులోనే వున్నాను మాస్టారూ! ఈ రోజు పనిమీద బస్తీకి వచ్చాను దగ్గరే గదాని మిమ్మల్ని చూసిపోదామని వచ్చాను" నమ్రత, నిదానం, వినయం, విధేయత తూచి తూచి మాట్లాడుతున్న ఆ మాటల ధోరణి ఆ కంఠంలోని గంభీరత, ఆ వెనకగల సంస్కారం లోపల గదిలో వున్న పద్మను ఇవతలికివచ్చి చూచేలా చేశాయి ఆకర్షణీయమైన ముఖం, విశాలమైన నుదురుపైకి దువ్విన క్రాపు, ఖరీదయిన బట్టల్లో అంతకంటె నిండుదనం నింపుకున్న ఆ 'మూర్తి' కన్నెపిల్ల హృదయం క్షణకాలం స్తంభించినట్లే అయింది

"అబ్బ! ఎంత బాగున్నాడో! అచ్చం సినిమా హీరోలావున్నాడు" అనుకోకుండా వుండలేకపోయింది మొన్న తనను చూడడానికి వచ్చిన పెళ్లికొడుకును ప్రసాదుతో పోల్చి చూసుకుంది మనసులో ఏదో వెలితి చెప్పలేని ఆవేదనతో వెను దిరిగింది నిట్టూరుస్తూ అప్రయత్నంగా అటు చూచిన ప్రసాదు "యెవరు మాస్టారూ ఆ అమ్మాయి?" కళ్లు పెద్దవిచేస్తూ అడిగాడు "పద్మబాబూ! అప్పుడు చిన్నపిల్ల" కొన్ని సంవత్సరాల క్రితం నాటి దృశ్యాలు కదులాడసాగాయి వారిలో

పలకమీద లెక్కచేసాడు ప్రసాదు తప్పు చేసాడు అయినా మాస్టారు ఆ అబ్బాయిని కొట్టలేదు "ఒరేయ్! ఈ లెక్క ఎలా చెయ్యాలిరా? అంటే హెచ్చవెయ్యాలా? భాగించాలా? తీసివెయ్యాలా? కూడిక చెయ్యాలా?" లాలనగా నెమ్మదిగా అడిగారు జవాబు చెప్పలేకపొయ్యాడా కుర్రాడు

"అది కాదురా — మీ యింట్లో డబ్బాలో పదిహేను కేజీల బియ్యం వున్నాయి అనుకో — అందులోనుండి మూడు కిలోల బియ్యం తీసి వాడేశారు యింకా యెన్ని బియ్యం వుంటాయి?"

"పన్నెండు కిలోలండి' రకీమని చెప్పాడు మాస్టారి ముఖం వికశించింది "కరెక్ట్! అయితే అది నీకు ఎలాచేస్తే ఆ జవాబు వచ్చిందీ?"

"హెచ్చవేస్తే" తడుముకోకుండా చెప్పాడు వాడు ఒక్కక్షణం నిశితంగా వాడి ముఖంలోకి చూచారాయన భయం అమాయకత్వం తప్ప నిర్లక్ష్యం మాత్రం కనిపించలేదు "ఒరే ప్రసాదూ! మీ అమ్మ కష్టపడి నువ్వేదో వుద్ధరిస్తావని నిన్ను చదివిస్తోంది నీ చదువేమో యిలా అఘోరిస్తోంది కొంచెం శ్రద్ధగా చదువుకోవాలిరా" జాలిగా ఆర్తిగా వాడి వెన్నుమీద చెయ్యివేసి నిమిరారు పలకమీద ఆ లెక్కచేసి చూపించారు

ఆ ఆప్యాయతకు, ఆదరణకు కరిగిపోయాడు ప్రసాదు లంతక్రితం వేరే మాస్టారి దగ్గర చదువుకునేవాడు తల్లి అందరూ యిచ్చినంత జీతం యివ్వలేక "ఈ నెలకింత" అన్నట్లుగా చేతులో పెట్టేది 'ఏదో పేదోల్లం బాబూ దయ దల్చండి' అనేది ఆ మాస్టారికి జాలి సానుభూతికి బదు...

### "గోడమీది మనిషి"

బెర్లిన్ నగరాన్ని రెండుగా విభజిస్తూ ఒక అడ్డగోడను నిర్మించారు దీనిని ఇతివృత్తంగా తీసుకుని ప్రముఖ జర్మన్ దర్శకుడు రేనార్డ్ హాఫ్ ఒక చిత్రాన్ని నిర్మించాడు దీని పేరు 'గోడమీద మనిషి' ఇది ఒక తూర్పు బెర్లిన్ నివాసి కధ తూర్పు బెర్లిన్‌లో తను పొందలేని దేదో పొందాలనే ఆరాటంతో పశ్చిమ బెర్లిన్‌లోనికి పారిపోవాలని ప్రయత్నిస్తాడు కానీ ఆ ప్రయత్నంలో విఫలమై పోలీసుల చేతికి చిక్కి జైలు పాలవుతాడు చివరికు పశ్చిమ బెర్లిన్ చేరుకుని అక్కడ తను పోగొట్టుకున్న దేదో తెలుసుకుంటాడు ఈ ప్రయత్నంలో రెండు వైపులా పోలీసులు ఒకే రకంగా కన్పిస్తారు ఇద్దరూ అతడిని తమ ఏజెంట్‌గా ఉపయోగించు కోవాలని ప్రయత్నిస్తారు కానీ అతను ఎటువంటి ఆసక్తి చూపడు

ఇది జర్మను చిత్రరంగంలో ఒక సంచలనాన్ని రేకెత్తించింది విమర్శకులు దీనిని అత్యుత్తమ చిత్రంగా పరిగణించారు



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## మధ్యస్థులు - మధ్యవర్తులు

కొందరు ఒకేపక్షాన్ని మరికొందరు మరొక పక్షాన్ని చేరి వాదవివాదాలు జరుపుతున్నప్పుడూ, పోట్లాడుకొంటున్నప్పుడూ ఏ పక్షానికీ చెందక ''వారెలా పోట్లాడుకుంటే మనకేమిటి ?'' అని ఉపేక్షించి తటస్థంగా ఉన్నవారు మధ్యస్థులు తగువులాటలూ, వాద వివాదాలూ జరుగుతున్నప్పుడు ఉద్రేకాన్ని తగ్గించి, రెండు పక్షాలవారికీ సంధి కూర్చడానికి ప్రయత్నించేవారు మధ్యవర్తులు తమప్రయత్నం ఫలించక పోయినా శాయశక్తులా ప్రయత్నించడం మధ్యవర్తుల స్వభావం మధ్యస్థులు ఇలాంటి వాటితో జోక్యం కలుగజేసుకోకుండా ఉండడం వల్ల, వారిది సంకుచిత స్వభావమని ఇతరులు అనుకుంటారు అయితే వారందరూ పోట్లాటలను చూచి వినోదించేవారు కారు వారిలో సహృదయులూ ఉంటారు తగువులాటలు నివారించవలెననే కోరిక వారికున్నా ''మనంచెప్తే వినే మనుషులుకారువీరు చెప్తే ప్రయోజనం ఏమిటి ?'' అనే సంకల్పంతోనేవారు ఉపేక్ష వహిస్తారని అనుకోవచ్చును

కొన్నివిషయాలలో మధ్యస్థులుగా ఉండడం మేలేకలిగిస్తుందని చెప్పవలసి ఉన్నది ఇద్దరి మధ్యా తగాదా వచ్చినప్పుడుగాని, అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడుగాని— ఆ యిద్దరికీ విశ్వాస పాత్రుడైన వ్యక్తిని చేరి, వారు తమ తమ విషయాలు చెప్పి, న్యాయంచూడాలనిచెప్పినప్పుడు మధ్యస్థునిస్థితి గొంతుకలో పచ్చి వెలక్కాయ చిక్కుకొన్నట్లు ఉంటుంది ఒకరికనుకూలంగా చెప్పితే యింకొకరు, తమ ఆప్తుడే తనకు అన్యాయం చేసినట్లు అభిప్రాయపడతారు అట్టి స్థితిలో—ఇద్దరిమాటలూవిని తటస్థంగా ఉండిపోతే గౌరవం దక్కుతుంగి అది వారిద్దరూ సమాధానానికి రావడానికిక్కూడా దోహదం ఇస్తుంది దంపతుల విషయంలోనూ ఇంతే భార్యాభర్తలకు విశ్వాసపాత్రుడైనవాడు వారి వాదాలను వినికూడా తటస్థంగాఉంటే, వారు మామూలుస్థితికి చేరుకోవడం చాలా చోట్ల కనిపిస్తుంది ★

---

ప్రసాదుపై కక్ష పెరుగుతూ వచ్చింది తెలియక ఏదైనా అడిగితే జవాబు చెప్పకపోగా 'నువ్విచ్చే జీతానికి ఈ చదువు చాల్లే'' అని కసురుకునేవాడు

దాంతో అసలు ప్రసాదు ఆయన్ను అడగడమే మానుకున్నాడు తనకు చేతనైన విధంగా చేసి చూపించడమేగాని ఆయన చెప్పడం జరగలేదు మళ్ళీ! పైగా టీచర్లంటే ఒక విధమైన నిరసన భావమే తప్ప గౌరవ భావం కలగలేదా చిన్ని మనసులో యిపుడు పరంధామయ్య మాస్టారు అభిమానంతో దగ్గర కూర్చోపెట్టుకుని లాలించి ప్రతి లెక్క ప్రతి విషయం వివరించి అర్థం అయ్యేలా చెప్పి తిరిగి ఆ కుర్రవాడిచేత చెప్పించి గాని తృప్తిపడేవారు గాదు మాస్టర్లకు కూడా ఇంతటి ఆప్యాయత ఆదరణ వున్నాయని వుంటాయని తెలియని ప్రసాద్ అంతరంగం సంతోషంతో పులకించిపోయింది

ఏదైనా తెలియనిది అడిగి విశదంగా చెప్పించుకొనేవాడు చెప్పిన దాన్ని అత్యంత శ్రద్ధగాను ఆసక్తిగాను విని భావాన్ని జీర్ణించుకొనేవాడు మాస్టారు జీతం అస్సలు తీసుకునేవారు కాదు పైగా తనకు చేతనైన సాయం చేసేవారు

ప్రసాదు యెప్పుడైనా యివ్వబోతే ''మీ అమ్మ కష్టపడి సంసారం పోషిస్తోందిరా! ఆ కష్టంలో నుండి యింకా నేనేం పిండుకు తింటాను రా? వున్నవాళ్ళ దగ్గరయితే జీతం తీసుకోవచ్చుగానీ నీ కోసం నేను పెట్టుబడి పెట్టే నష్టపోయిందేం లేదులే! నాకు చేతనైన సాయం చేస్తున్నానంతేగా'' అనేవారు పైగా తన పిల్లలు పాత బట్టలు వాళ్ళ కుటుంబ సభ్యులకిచ్చి 'నేను కొత్తబట్టలు కుట్టించి యివ్వలేని అశక్తుడిని రా' అని తన స్థితికి తనే కించపడుతూ బాధ పడేవారు

ఆనాటి ఆ అభిమానానికి కృతజ్ఞతలు చెప్పుకోవాలని కూడా తెలియని చిరుతప్రాయం ప్రసాదుది

గురు శిష్యులు ఇరువురికి గతం తలంపుకు వచ్చి ఒక్కసారి నిట్టూర్చి ఒకరివైపొకరు తృప్తిగా చూచుకున్నారు ''ఆనాటి అమాయకపు కుర్రవాడు ఈనాడు యెంత వాడైనాడు గొప్ప హోదాలో వుండి కూడా చిన్ననాటి బడి పంతుల్ను మర్చిపోకుండా వచ్చాడంటే అతని సంస్కారానికి సంతోషించాల్సిందే'' అనుకున్నారు పరంధామయ్యగారు

''ఆనాడు మాస్టారు శ్రద్ధ తీసుకుని చదివించకపోతే ఈనాడు తనింత ఉన్నత స్థితికి రాగలిగేవాడా! తన విజ్ఞత మాస్టారి చలవేగా ఈయనే దయదలచక పోయినట్లయితే తనీనాడు ఏ రిక్షావాలా గానో, కూలి చేస్తూ ఏ బస్టాండులోనో యే కొట్లోనైనా పద్దులు రాస్తూనో వుండేవాడేమో'' అనుకున్నాడు ప్రసాదు

''భోజనానికి లే బాబూ!'' పార్వతమ్మగారి పిలుపుతో వాస్తవంలోకి వచ్చాడు ''మీ చల్లని చేతో ఎంత కాలానికి భోజనం చేశానమ్మా!'' అభిమానం నింపుకున్న నిండుమనసుతో అన్నాడు ప్రసాదు వెళ్లేముందు

* * *

''ఏవండీ! ఎప్పుడెప్పుడు పద్మ పెళ్లి చేద్దామా ఎప్పుడు గుండెలమీద చెయ్యి వేసుకు నిద్రపోదామా అని వుందండీ!'' దీనంగా అన్నారు పార్వతమ్మగారు

''కట్నం కోరని కుర్రాడు పేపర్లో ప్రకటించుకోడం కేవలం ఆదర్శం కోసమేగాని ఆంతర్యం ఆచరణలో మాత్రం శూన్యమే! కానీ యేం చేస్తాం! రిటయిరయిన పేద బడిపంతులు వచ్చే పెన్షన్‌తో యిల్లు గడవడమే అంతంత మాత్రంగా వుంటే వేలకువేలు కట్నాలు పోసి పెళ్లి చెయ్యాలంటే స్వార్థం వదిలి యెవరైనా ముందుకు రావాలిగా అన్నింటికీ దేవుడున్నాడులే పార్వతీ! నమ్మినవారికి యెప్పటికైనా చెరుపు లేదులే'' ఆవేదన అసహాయత కలబోసి అన్నారు

''ఏం దేవుడో! దేవుడికి కూడా డబ్బుగలవాళ్లంటేనే ప్రేమ ఖరీదైన పూజలు నైవేద్యాలు — మనలాంటివారి మొర ఆలకిస్తాడంటారా! మన పూజలు ఫలిస్తాయంటారా? డబ్బుంటేనే కదండీ యే దేవుడైనా మనుషులైనా! 'ధన మూల మిదం జగత్' అని వూరికే అన్నారా!'' ఆవేశంగా బాధగా అన్నారామె

సాలోచనగా చూస్తున్న భర్తతో రహస్యంగా అంటున్నట్లుగా ''పోనీ మీ దగ్గర చదువుకున్నవాళ్ల ఉన్నత పదవుల్లో వున్నవాళ్లు చాలామంది వున్నారుగా! ఎవ్వరూ మీకు గుర్తురారా? ఆడపిల్ల కలవాళ్లం మనమే వాళ్లను అడగాలిగానీ మనవద్దకు వాళ్లు వస్తారటండీ మన పిచ్చిగానీ'' అన్నారు ఆమె

''ఈ పేదపంతులు కూతురు కోసం యెవరు సిద్ధంగా వున్నారోలే పార్వతీ! అయినా నేను వాళ్లకు చదువు చెప్పింది యిప్పుడు యిలా ప్రతిఫలాన్ని ఆపేక్షించి కాదు యెవరి నుదుట యెలా రాసిపెట్టాడో అలా జరుగుతుంగిలే యింక పడుకో పార్వతీ పొద్దుపోయింది'' వేదాంతిలా అన్నారు పరంధామయ్యగారు

* * *

వాలుకుర్చీలో కూర్చుని వక్కపొడి నములుతూ దీర్ఘాలోచనలో వున్న పరంధామయ్యగారి-

# పెళ్ళి ఖర్చులో జపాన్‌దే పైచేయి!

ప్రస్తుతం బోస్టన్ పరిసర ప్రాంతాలలో వివాహం చాలా ఖర్చుతో కూడినదిగా తయారైందని, టోక్యోలో కూడా అలాగే ఉందని నవలా రచయిత జాన్ పి మార్క్వెండ్ రాశారు

అమెరికాలో 24 మిలియన్లతో పోల్చుకుంటే జపాన్‌లో 3/4 మిలియన్ వివాహాలు జరిగాయి వారి పంచాంగంలో నవంబరులో ఎక్కువ మంచి రోజులు ఉంటాయి అప్పుడు టోక్యోలోని 300 ఉత్సవ మండపాలు పెళ్ళిళ్ళ రద్దీతో కిటకిటలాడుతాయి కొన్నిటిలో ప్రతి 20 నిమిషాలకి ఒక పెళ్ళి జరుగుతూ ఉంటుంది

పెళ్ళిళ్ళ ఖర్చును వధూవరుల ఉభయ కుటుంబాలు భరిస్తాయి సాంప్రదాయ సంబంధమయిన శుభకార్యాల నిమిత్తం 1982 లో 17 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు జంటకు 22 వేల డాలర్లు అంటే అమెరికా వారు పెట్టే ఖర్చుకి సుమారు ఆరురెట్లు ఎక్కువన్నమాట ఇటీవల జరిగినటువంటి చిన్యోసం ఫ్యుజి అనే మల్లయుద్ధవీరుని పెళ్ళికి 5,80,000 డాలర్లు ఖర్చయింది వధువు పెళ్ళి దుస్తులకే 3,70,000 డాలర్లు అయ్యింది పెళ్ళిళ్ళలో డబ్బు మంచినీళ్లలా ఖర్చు చెయ్యడం జపాన్ వాళ్ళకి సర్వసాధారణం అయింది ఇలాంటి ఆచారాలపై యువతరం తిరుగుబాటు చేస్తుందని కొందరు పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

పాశ్చాత్య నాగరికతను జపానీయులు చాలా మంది వ్యతిరేకిస్తారు ఇప్పటికి అరవై శాతం పెళ్ళిళ్ళు పెద్దలు కుదిర్చిన సంబంధాలే పూర్వం ఈ జత కూర్చడం అనేది వధూవరుల బంధువర్గం వారే చేసేవారు అయితే అధునాతనంగా స్నేహితులు ద్వారాను, ఫొటోలు చూసుకొని లేదా డేటింగ్ ద్వారా కూడా జరుగుతున్నాయి వాస్తవానికి చాలా మంది యువతరం పెద్దల అంగీకారంతో తమ ఇచ్ఛితమైన అభిప్రాయాలు చూసుకోవడం, మంచి చెడులు, ఉద్యోగం, జీత భత్యాలు మొదలైన వివరాలు పెళ్ళి సంబంధాలు కుదిర్చే కేంద్రాల ద్వారా తెలుసుకుంటున్నారు

పెళ్లంటే ఎలా వుండాలో అన్నదానికి ఇటీవల కొజిటక్ హషి అనే ఆర్కిటెక్ట్‌కి కాజకో హసేగావా అనే అమ్మాయితో టోక్యోలోని అత్యాధునికమైన ఖరీదైన కళ్యాణ మండపం మీజి మెమోరియల్ హాలులో జరిగింది మామూలుగా జరిగే ఆచారపరమైన పెండ్లి తంతు జరిగిన తరువాత పెళ్ళికుమారుడు కట్ అనే కోటు, సిల్కుటై ధరించాడు పెండ్లికుమార్తె వారి సాంప్రదాయకమైన మెరిసే దుస్తులు ధరించి పెండ్లికి వచ్చిన 125 మంది అతిధులతో వధూవరులిద్దరూ విందారగించారు పురోహితుడు నూతన జంటకి బంధుమిత్రులని పరిచయం చేశాడు జపానులో బహుమతులు నగదు రూపంగానే ఉంటాయి ముఖ్యంగా వధూవరుల తల్లిదండ్రులకి పెళ్ళి ఖర్చు కలిసి వస్తుందనే ఉద్దేశంతో వారు ఈ పద్ధతి అవలంభిస్తున్నారు కనీస కానుక 100 డాలర్లు, దంపతులయితే 150 డాలర్లు ఉండాలట. వివాహ మహోత్సవానికి మొత్తం 18 వేల డాలర్లు ఖర్చవుతుంది.



తమ వివాహ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుకున్న తకహాషీ దంపతులు - వచ్చిన బహుమతులు!

1982 లో హవాయిలో 90 వేల జపాన్ జంటలు తమ మొదటి రాత్రులు గడిపారని అంచనా ప్రతి సంవత్సరం ఈ దీవులకు పునర్వివాహం చేసికోవడానికి 5 వేల జంటలు వెళ్తుంటాయి హానోలులూలోని క్రిస్ట్‌మినిస్టర్స్ చర్చిలో ప్రతి సంవత్సరం కేవలం నామమాత్రంగా ఉండే 300 డాలర్ల రుసుములో 3 వేలకి పైగా జపానీయుల పెళ్ళిళ్ళు జరుగుతూ ఉంటాయట.

జపానీయుల ఈరకం వివాహాల ప్రభావంతో మరో కొత్త సాంప్రదాయమైన విడాకులకి దారి తీసింది పది పెళ్ళిళ్ళలో మూడు విఫలమవుతున్నాయి ఈ విడాకుల కార్యక్రమానికి తినడానికి, తాగడానికి అతిధులు డబ్బు కట్టడం ఒక విశేషం కుటుంబానికి, స్నేహితులకు ఆ జంట క్షమాపణలు చెప్పుకొని తమ ఉంగరాల్ని తిరిగి తీసేసుకుంటారు.

అయితే నిజానికి ఎక్కువమంది జపానీయులకి విడాకులు అంగీకారం కాదు జపాన్ జంటల్లో ఇష్టంలేని వివాహంలో కూడా ఆలుమగల మధ్య దాంపత్యం నిలుస్తుందని, సర్దుకుపోతారని ఇటీవల ఒక లాయరుగారు అన్నారు

['టైమ్' సౌజన్యంతో]

## ఆదర్శాల ఆంతర్యం

పోస్టుమేన్ యిచ్చివెళ్లిన వుత్తరం చైతన్యం కలిగించింది ఏదో కొత్తగా వుంది రైటింగ్ అనుకుంటూ కవరు చించారు

"మాస్టారూ! నమస్కారాలు నేను మీ యింటి వద్దనుండి వచ్చాక బాగా ఆలోచించి ఈ వుత్తరం వ్రాస్తున్నాను బాగా ఆలోచించి మీరు ఒక నిర్ణయానికి రండి అని కోరుతున్నాను మాటిగా చెప్తాను దయచేసి వినండి మీ పద్మను నేను పెళ్ళి చేసుకుంటాను మాష్టారూ! నాకు యింతవరకు వివాహం కాలేదంటే నాకు నచ్చిన అమ్మాయి నేను మెచ్చే గుణగణాలువున్న అమ్మాయి దొరక్కనే! పద్మ నాకు బాగా నచ్చింది "నేనెంతో మంచి ఉద్యోగస్థుడ్నయి వుండి పేద పిల్లను చేసుకోవాలంటే తగిన స్తోమతు మీకు లేదని కట్న కానుకలు దండిగా దండుకోడానికి అవకాశం వుండదని" అనుకోకండి ఇందులో మీపై సానుభూతి కాదు నా స్వార్థం కూడా వుంది మీ శిక్షణలో సుశిక్షితురాలైన పద్మ నాకు అన్ని విధాలా తగింది కానుకలు అంటారా ఆనాటి మీ ఆదరాభిమానాలే ఈనాడు నాకు ఇంత అన్నం పెడుతున్నాయి మీకు అంగీకారమయితే వెంటనే జవాబు వ్రాయండి నాకన్నా గొప్ప సంబంధం మీ దృష్టిలో వుంటే మాత్రం మన్నించండి మాష్టారూ! అనుకూలవతియైన ఇల్లాలు లభ్యమవడం కంటె మగవాడికి యింకేం కావాలి? నాకే ఆదర్శాలు ఆశయాలూ లేవు మీ ఆశీర్వాదాన్ని మించిన కానుకల సంపద కూడా అవసరం లేదు నేనిలా రాయడంలో పొరబాటు యేమైనా వుంటే సహృదయంతో ఈ మీ శిష్యుడ్ని క్షమించండి మాష్టారూ! అమ్మగారికి నా నమస్కారాలు చెప్పండి— మీ జాబుకోసం ఎదురు చూస్తూ—మీ—శిష్యుడు

ప్రసాదు"

"పార్వతీ!" ఆనందోద్వేగంతో గట్టిగా అరిచారు పరంధామయ్యగారు "దేవుడు లేడన్నావే! చూడు పార్వతీ చూడు! దేవుడు ఎక్కడో లేడు మంచి మనసులో వున్నాడు నే చెప్పలా నమ్మినవారికి మోసం లేదని! మన పద్మ అదృష్టవంతురాలు అందుకే దానికి ఏ సంబంధం కుదరకుండా ప్రసాదు కోసం నిలబడింది మన జీవితాలకు యింత కంటె ఆనందం వుందా? ఆదర్శాలనీ, ఆశయాలనీ పేరు కోసం ప్రాకులాడి ఆచరణలో శూన్యం చేసేది నిజమైన ఆదర్శం అవుతుందా? ఆచరణలో చేసి చూపేదే ఆదర్శంగాని! ప్రసాదులాంటి ఆదర్శ యువకులే యెందరో కావాలి పార్వతీ యిలాంటి పేద యింటి ఆడబడుచులను ఉద్ధరించడానికి! నేను చెప్పిన చదువును సార్థకం చేసిన ఒక్క శిష్యుడైనా చాలు నా జన్మ సార్థకం కావడానికి! ప్రయోజకుడై వుండి చెల్లెలి పెళ్లికి సాయం కోరవద్దన్న కొడుకును కన్న తండ్రిని కాను సంస్కారవంతుడైన శిష్యుడికి గురువును పార్వతీ! గురువును నేను" వెర్రి ఆనందంతో యింకా ఏదో ఏదో చెపుతూనే వున్నారు మాష్టారు, కూతురు మెడలో మూడు ముళ్లు పడబోతున్నాయన్న సంతృప్తితో! ★